తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ  ఆదివారం, 21 జూలై 2024  పేజీల్-12

## ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను హాజరు పర్చండి

### నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు
### ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్,జూలై 20: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు,

మిగతా 2లో..



## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి

### ప్రజలు వెళ్లేలాగా ప్రమోట్‌చేయాలి
### పర్యాటక ఆదాయంపైనా దృష్టిపెట్టాలి
### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సూచన

హైదరాబాద్,జూలై20: రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక,

మిగతా 2లో..

## కేంద్ర బడ్జెట్‌పై సామాన్యుల ఆశలు



- ఈ బడ్జెట్ ఎలాఉండబోతోంది? రాష్ట్రపతి చెప్పిందేమిటి?
- సామాన్యులు పెట్టుకున్నఆశలు బడ్జెట్ లోనెరవేరేనా? అన్నఆసక్తి?
- రాష్ట్రపతి పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగంలో పేర్కొన్నదిశగా బడ్జెట్?
- మధ్యతరగతి ఆశలకనుగుణంగా ఉండే విధంగా బడ్జెట్?ఉండేనా?
- సామాన్యులుపెట్టుకున్నఆశలు బడ్జెట్ లోనెరవేరేనా?అన్నఆసక్తి?

**మోదీ 3.0 తొలి సాధారణ బడ్జెట్‌ను జూలై 23న సమర్పించనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆమె బృందం బడ్జెట్ తయారీలో బిజీగా ఉన్నారు. హల్వా వేడుక ముగిసింది. ఈబడ్జెట్‌పై సామాన్యులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రతి రంగానికి ప్రత్యేక ప్యాకేజీ కావాలని అడుగుతున్నారు. అయితే జులై 23న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనలు చేస్తారో ఎవ్వరికీ తెలియదు అయితే మోదీ 3.0 తొలి సాధారణ బడ్జెట్‌ను జూలై 23న సమర్పించనున్నారు.**

చెన్నూరి అన్వేషి ప్రత్యేక ప్రతినిధి, ప్రజాజ్యోతి : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆమె బృందం బడ్జెట్ తయారీలో బిజీగా ఉన్నారు. హల్వా వేడుక ముగిసింది. ఈ బడ్జెట్‌పై సామాన్యులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రతి రంగానికి ప్రత్యేక ప్యాకేజీ కావాలని అడుగుతున్నారు. అయితే జులై 23న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనలు చేస్తారో? ఎవ్వరికీ తెలియదు. అందరు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే,

మిగతా 2లో..

## కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకుపోయాయి

### కాళేశ్వరం సగర్వంగా సలాంచేస్తోంది: కేటీఆర్ ట్వీట్
### కరెంట్ కోతల ఆందోళనలుచూసి ఎన్నాళ్లయ్యింది
### ఫోటోను షేర్ చేస్తూ.. కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,జూలై20: ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని.. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే



## కమీషన్లకోసమే కాళేశ్వరం రీడిజైన్

### మేడిగడ్డ కేసీఆర్ హయాంలోనే కూలింది
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై20: కేసీఆర్ అధికారంలో ఉండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని

మిగతా 2లో..



# పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి

మొదటిపేజీ తరువాయి..

క్రీడా, ఎన్సీసీపై బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది.. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడా మైదానాలు ఉన్నాయి.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి? మైదానాలను ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడా మైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మె-ంత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజ్‌లో ఉన్న ఆస్తుల వివరాలపై ఒక సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. కల్చర్ అంటే ఆటలు, పాటలు అనుకుంటున్నారు.. కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలా మందికి తెలియదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారులు ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చేందుకు.. తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులు ఇలా అన్ని అంశాల పైన గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న చెక్ పోస్టులను పూర్తిస్థాయిలో ఆధునికీకరించేందుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. రాష్ట్రంలో సంస్కృతి, వారసత్వ సంపదలు ఘనంగా ఉన్నా.. ఆ మేరకు వాటిని వినియోగించుకుని పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు దృష్టి సారించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు.

# కేంద్ర బడ్జెట్‌పై సామాన్యుల ఆశలు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్‌కు సంబంధించి ఇప్పటికే సూచనలు ఇచ్చారు.

రాష్ట్రపతి పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈసారి బడ్జెట్ దీర్ఘకాలిక విధానాలకు సంబంధించిన బడ్జెట్ ఉంటుందని, ప్రధానంగా సామాజిక, ఆర్థిక నిర్ణయాల ప్రకటన ఉంటుందని అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2014 నుంచి దేశం ఆర్థిక సంస్కరణల బాటలో ముందుకు సాగుతోందని, కొత్త ఎన్డీయే ప్రభుత్వంలోనూ ఈ దిశగానే కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈసారి సీతారామన్ మధ్యతరగతి వారికి అనుకూలంగా ఉండే బడ్జెట్ సమర్పిస్తారని భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది హర్యానా, జార ండ్, మహారాష్ట్రలలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో ఆర్థిక లోటు గురించి ఆందోళనతో పాటు సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# కమీషన్లకోసమే కాళేశ్వరం రీడిజైన్

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరైన ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లు లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న ఉత్తమ్.. కమీషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది..అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కమీషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కాలేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఏటా 10 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదన్నారు ఉత్తమ్.

# కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకుపోయాయి

మొదటిపేజీ తరువాయి..

పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత సంకల్పం.. జై కొడుతోంది.. జల హారతి పడుతోందని పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృథా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా.. దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు. బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్' అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జతం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని, ప్రతి రోజు, ప్రతి గంట.. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో కరెంట్ కోతలు ఉంటున్నాయని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. కరెంట్ కోతలు నిరంతరం విధిస్తుండడంతో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రైతులు సబ్ స్టేషన్లను ముట్టడిస్తూ తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణలో కరెంట్ కోసం అన్నదాతల నిరసనలు చూసి యుగాలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది మార్పు మహత్యం అని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం చేగుంట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి కరెంట్ కోతలు ఉన్నాయి. కరెంట్ కోతల కారణంగా వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని నిరసన వ్యక్తం చేస్తూ నిన్న సబ్‌స్టేషన్‌కు తాళం వేశారు రైతులు. కరెంట్ సరిగా లేకపోవడం కారణంగా గ్రామంలో కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు మండిపడ్డారు. రైతుల ధర్నాకు సంబంధించిన దృశ్యాలను కేటీఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు.

# జిల్లాలో నకిలీ నోట్ల కలకలం

**- నకిలీ నోట్ల తయారీ నిందితులు అరెస్ట్**
**- రూ.7.5 లక్షల నకిలీ నోట్లు కంప్యూటర్ సామాగ్రి స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**- వివరాలు వెల్లడించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 20(ప్రజా జ్యోతి):** నకిలీ నోట్లు తయారుచేసే నిందితులను వికారాబాద్ జిల్లాలో అరెస్టు చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్పి నారాయణ రెడ్డి వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు తాండూర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు మండిగి చంద్రయ్య(51) చంద్రప్పను అదుపులో తీసుకుని విచారించి, అతని వద్ద నుంచి 90 నకిలీ 500 నోట్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. క్రైమ్ నంబర్ 243/2024, యుఎస్ 178, 179, 180, 318(4) సెక్షన్ల పై కేసు నమోదు చేశామని తెలిపారు. చంద్రయ్య సమాచారం మేరకు మిగతా నిందితులైన ఇచ్ఛాపురం జగదీష్, బడుగంటి వీర వెంకట రమణ, ప్రగల్లపాటి శివకుమార్లను అదుపులో తీసుకున్నామని చెప్పారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేటలోని ఎస్ఆర్ఎస్ వృషభాద్రి అపార్ట్మెంట్లో నివాసం ఉండే ఇచ్ఛాపురం జగదీష్ ను అదుపులోకి తీసుకొని, అతని ఇంట్లో నుండి నకిలీ 500 రూపాయల నోట్లు 1,500 విలువ మొత్తం 7,50,000 రూపాయలు, నకిలీ నోట్లు వాటి తయారీకి ఉపయోగించిన కంప్యూటర్ మానిటర్, సిపియు, ప్రింటర్, పేపర్లు, రిబ్బన్, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితుల వివరాలు:

బషీరాబాద్ మండలం, ఇందర్చేడ్ గ్రామానికి చెందిన మండిగి చంద్రయ్య (చంద్రప్ప) బండల వ్యాపారం చేస్తాడని, ప్రస్తుతం తాండూర్ పట్టణంలోని అయ్యప్ప నగర్లో నివాసముంటున్నాడని తెలిపారు.ఇచ్ఛాపురం జగదీష్(42) బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ మేనేజర్ గా పని చేశాడని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయనగరం జిల్లాలోని సుంకరిపేటకు చెందిన జగదీష్ ప్రస్తుతం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్లంపేట బాచుపల్లిలో నివాసం ఉంటున్నాడని చెప్పారు. గత నేర చరిత్ర : గతంలో ఇతను బ్యాంక్ ఆఫ్ బరోడా జహీరాబాద్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్నపుడు బ్యాంక్ నిధులను దుర్వినియోగం చేసినందుకు ఇతనిపై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా ఒక నెల సంగారెడ్డి జిల్లా కంది జైలులో ఉన్నాడు.బడుగంటి వీర వెంకటరమణ(27) (వెంకీ ) వృత్తి వెల్డర్ గా పని చేస్తాడని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రాపురం మండలంలోని నరసాపురపుపేట గ్రామానికి చెందిన వాడన్నారు. గత నేర చరిత్ర : గతంలో ఇతను నకిలీ నోట్లు చలామణి చేసినందుకు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేసు నమోదు అయ్యిందన్నారు. అదేవిధంగా గంజాయి అక్రమ రవాణా చేసినందుకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు కాగా మూడు నెలలు సంగారెడ్డి జిల్లా కంది జైలులో ఉన్నాడు. అప్పుడు ఇతనికి జైలులో



ఇచ్ఛాపురం జగదీష్ తో పరిచయం ఏర్పడింది. అలాగే వడ్యాది మాడుగుల పోలీస్ స్టేషన్ అల్లూరి సీతరామరాజు జిల్లా నందు కూడా గంజాయి అక్రమ రవాణా చేసినందుకు కేసు నమోదు అయిందన్నారు. ప్రగల్లపాటి శివకుమార్(43) వృత్తి ఫోటోగ్రాఫర్ గా పని చేస్తాడన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, చెందినవాడన్నారు. తూర్పు గోదావరి జిల్లా, కిర్లంపూడి మండలం, తమరాడ గ్రామానికి చెందిన వాడన్నారు.నిందితుల వద్ద నుంచి 1,590 నకిలీ 500 రూపాయల నోట్లు, దాని విలువ రూ. 7,95,000, కంప్యూటర్, ప్రింటర్, పేపర్, రిబ్బన్, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నకిలీ నోట్లను చలామణి చేసిన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిరక్షరాస్యులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలను, లక్ష్యంగా చేసుకొని నేరస్తులు దొంగ నోట్లను చలామణి చేస్తుంటారని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగ నోట్లకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి అధ్వర్యంలో సిఐ సంతోష్ కుమార్, తాండూర్ టౌన్ ఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ అమ్జద్, పోలీసులు శివ కుమార్, సాయప్ప, షబీల్, ప్రభులింగం లు నిందితులను, నకిలీ కరెన్సీ పెట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించినారని చెప్పారు.

# ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను హాజరు పర్చండి

మొదటిపేజీ తరువాయి..



శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రైమరీ విద్యార్థులతో నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్స్




కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి ) 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో, స్కూల్ మేనేజ్మెంట్ వారు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,కె.యం.ప్రతాప్ విచ్చేసి నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలను నాటాలన్నారు. పర్యావరాన్ని పరిరక్షించు కోవాలన్నారు.కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చని చెట్లు ఎంతో అవసరమన్నారు. వాటిని సంరక్షించుకోవాలన్నారు. గ్రీన్ డే సెలబ్రేషన్స్ ను నిర్వహించినందుకు పాఠశాల మేనేజ్మెంట్ వారిని అభినందించారు ప్రతాప్. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినీ అరవింద్, అకాడమిక్ డైరెక్టర్ అబ్దుల్ కయుమ్, కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయురాళ్లు పద్మజ, కృష్ణవేణి, రమ్యశ్రీ, జ్యోతి, మౌనిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావితరాలకు భారత పౌరులు..!

### – కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుఖ్యా నాయక్



నందిగామ, జూలై 20(ప్రజాజ్యోతి): నేటి బాలలే రేపటి భావితర భారత పౌరులు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడావత్ సుఖ్యా నాయక్ అన్నారు. శనివారం నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు తన సొంత ఖర్చులతో పలుకలు, బలపాలను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం నరసింహులు, ఖాదర్, నజీర్ హబీబ్, బాల్రెడ్డి, శ్రీశైలం, కుమార్, అంగన్వాడి టీచర్ లు సువర్ణ, మంజుల, స్వప్న, ఆషా వర్కర్ లు సునీత, వరలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం



ఉప్పల్ జులై, 20 ( ప్రజాజ్యోతి ప్రతినిధి ) ఈరోజు భారతీయ జనత పార్టీ నాంపల్లి పార్టీ ఆఫీసులో ఆగస్టు 7న జరిగేటటువంటి జాతీయ చేనేత దినోత్సవం గురించి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు మాజీ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం, ఆరోజు చేయ-ంబోయే పలు అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గలాటే, రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత కర్నాటి ధనుంజయ నేత, యేన్నం శివనేత, బొమ్మ రఘురాం నేత, శంకర్ గారి నర్సింగ్ రావు నేత, బొమ్మిడి లక్ష్మణ్ రావు నేత,గుండేటి శంకర్ నేత, దుస్స యాదగిరి నేత,పుట్ట బతిని జ్ఞానేశ్వర్ నేత, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా

## రావడం బుక్లెట్‌ని ఆవిష్కరించడం జరిగింది



కుత్బుల్లాపూర్ జులై 20(ప్రజా జ్యోతి) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎం.పీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా రావడం బుక్లెట్ ని ఆవిష్కరించడం జరిగింది బిజెపి అసంబ్లీ కన్వీనర్ కత్బుల్లాపూర్ జెకె శేఖర్ యాదవ్ .. కార్పొరేటర్ రావుల శేషగిరి రావు ... ఆర్థిక యాదవ్ పాలుగోన్నారు... బీజేపీ జెండా ఆవిష్క కార్యక్రమంలో కూడా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుత్బుల్లాపూర్ శేఖర్ యాదవ్ వారి తో పాటు బిజెపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి గండి రాజు యాదవ్ కుమార్ యాదవ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం..!

### – కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్



నందిగామ, జూలై 20 (ప్రజాజ్యోతి): రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని కొత్తూరు కౌన్సిలర్ వీరమని హేమ దేవేందర్ ముదిరాజ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ చేయడం చేతగాక రైతులపై బ్యాంకు వడ్డీలు పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు. ఏకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపించిందని అన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్నగర్ నియోజకవర్గం లో రైతులు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకుంటున్నారు. రైతులు ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎడ్ల ఉప్పల్ రెడ్డి




ఉప్పల్ జులై 20 ( ప్రజాజ్యోతి ప్రతినిధి ) కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విధాన నిర్ణయాలతో జరుగుతున్న సామాజిక, ఆర్థిక మార్పులతో ఎదుర్కుంటున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించి ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోడానికి బలమైన సంఘ నిర్మాణంతోనే సాధ్యమని తీర్మానించిన రెడ్డి జాగృతి సమావేశం కొంపల్లి లో ఏర్పాటు చేశారు , భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేయాలని సమావేశం లో నిర్ణయించారు. ఈ సంఘ నిర్మాణంలో భాగంగా రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడిగా మూడవసారి ఎడ్ల ఉప్పల్ రెడ్డి ఎన్నుకోవడం జరిగిందని వ్యవస్థపక అధ్యక్షులు బెట్టెంగారి మాధవ రెడ్డి తెలిపారు యువజన విభాగం వంగా వెంకట్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టెం శ్రీధర్ రెడ్డి, బోనగిరి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మేక సోమిరెడ్డి ,సూర్యపేట అధ్యక్షుడు సరసాల నర్సారెడ్డి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి ,వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా అరుణ్ రెడ్డి ,మలుగు జిల్లా అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి ,మెదక్ జిల్లా అధ్యక్షుడిగా దేవుడి నరసింహారెడ్డి ,మహబూబాద్ అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి ,రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు రాజిరెడ్డి,లను నియమించడం జరిగింది పూర్తిస్థాయి కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## దశలవారీగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి

### – కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



ఉప్పల్ జులై 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) చిల్కానగర్ డివిజన్లోని ఇంద్రానగర్ ( కళ్యాణపురి ) కాలనీలో 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ దశలవారీగా ప్రణాళిక బద్దంగా సీవరేజ్ లైన్ లు , మంచినీటి పైప్ లైన్ లు అనంతరం సిసి రోడ్లతో కాలనీలను మరియు బస్తీలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ



(ప్రజా జ్యోతి జూలై20/ తలకొండపల్లి) తలకొండపల్లి ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ విడుదల తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 26 27 28 హైదరాబాద్ ఎల్బీనగర్ లో ఫోటో ఎక్స్ పో గోడపత్రికను తలకొండపల్లి మండల యూనియన్ ఆధ్వర్యంలో రిలీజ్ చేశారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్ మండలంలోని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొని ఫోటో ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారులు రమేష్, విజయ్, గౌరవ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, రావుఫ్, రంగా ఆంజనేయులు, మహేష్, కిరణ్, వేణు, శీను, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించండి

- రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు
- మండల వ్యవసాయ అధికారిని తులసి



**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీలో సందేహాలు ఉంటే ఆందోళన చెందకుండా మీ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను వ్యవసాయ అధికారిని సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారిని తులసి రైతులకు సూచించారు. రుణమాఫీ సంబంధించిన రైతుల సందేహాల గురించి వ్యవసాయ అధికారి ఒక ప్రకటనను విడుదల చేశారు. మొదటి విడతలో చేవెళ్ల మండలంలో 3545 మంది రైతులకు గాను 18.64 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో రైతులు ఎవరికైనా సందేహాలు ఉంటే రైతు విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇందుకుగాను రైతులు ఆధార్ కార్డులను ఏఈఓ లేదా ఎంఏఓ ఇచ్చినట్లయితే పంట రుణమాఫీ 2024 సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవచ్చు అన్నారు. సొసైటీ బ్యాంకులకు సంబంధించి ప్రతి సొసైటీకి ఒక నోడల్ అధికారిని ప్రభుత్వ నియమించిందని సొసైటీలో రుణం తీసుకున్న రైతులు సొసైటీ నోడల్ అధికారిని కూడా సంప్రదించాలన్నారు.

## ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలి

- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టేనావతి
- 4 నెలల కావస్తున్నా ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు లేవు
- జీతాల కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్లకార్డులతో నిరసన



**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** ట్రెజరీ (010) పద్దు ద్వారా 1 వ తేదీన జీతాలు చెల్లించాలని ప్రిన్సిపల్ టేనావతి కోరారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు భోజన విరామ సమయంలో జీతాల కోసం ఉపాధ్యాయులు ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టేనవతి మాట్లాడుతూ.... 20వ తారీకు వచ్చినగాని ఇంతవరకు జీతాలు రాలేదని ప్రతి నెల ఈ విధంగానే జరుగుతుందని తెలిపారు. దీనివలన బ్యాంకు ఈఎంఐలు, ఇంటి అద్దె చెల్లించలేక కుటుంబ ఆర్థిక పరిస్థితి భారంగా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వెంటనే స్పందించి 010 ట్రెజరీ ద్వారా ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని వారు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ... 11 సంవత్సరాలు గడిచిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, డిమాండ్ చేశారు. అంతే కాకుండా 3 నెలల నుండి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీధర్ రెడ్డి , లక్ష్మీప్రసాద్ గౌడ్ ,రుక్మిణి, శ్రీదేవి,మల్లీశ్వరి,ఆస్మా ఆమీర్, అనంత , యశోద, సుధీర, ఆంజనేయులు, శ్రీనివాస్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌సాగర్‌లో ముగిసిన మాన్‌సూన్ రెగట్టా

- 15వ ఎడిషన్ పోటీల్లో గోవర్ధన్ ట్రిపుల్ ధమాకా



**హైదరాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి) :** మాన్‌సూన్ రెగట్టా 15 వ ఎడిషన్ విజయవంతంగా ముగిసింది. చివరి రోజు, శనివారం హుస్సేన్‌సాగర్‌లో చినుకుల మధ్య సెయిలర్లు పోటీపడ్డారు. ఊహించినట్లుగానే తెలంగాణకు చెందిన గోవర్ధన్ పల్లార, దీక్షిత కొమరవెల్లి చివరి రేసులో సునాయాసంగా దూసుకెళ్లి అండర్-16 ఆప్టిమిస్ట్ బాలుర, బాలికల బంగారు పతకాలు, ట్రోఫీలు సొంతం చేసుకున్నారు. అండర్-16 ఆప్టిమిస్ట్ బాలురు విభాగంలో గోవర్ధన్ పల్లారా మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీని, అత్యంత నిలకడైన సెయిలర్‌గా ఎస్‌హెచ్ బాబు ట్రోఫీని, బాలుర బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. దాంతో మాన్ సూన్ రెగట్టాలో అరుదైన ట్రిపుల్ ధమాకా సాధించాడు. బాలుర విభాగంలో మైసూర్‌కు చెందిన ఆకాష్ తంగ్వె, తెలంగాణకు చెందిన రిజ్వాన్ మహ్మద్ వరుసగా రజతం, కాంస్యం గెలుచుకోగా, బాలికల్లో తమిళనాడుకు చెందిన శ్రేయా కృష్ణ రతజం, మధ్యప్రదేశ్‌కు చెందిన షగున్ ఝా కాంస్యం సాధించారు. కాగా, అండర్-18 విభాగంలో ఉత్తమ సింగిల్ హ్యాండర్ ఐఎల్‌సిఏ 4 బాలికల ట్రోఫీని ఒడిశాకు చెందిన అలియా సబ్రీన్ గెలుచుకోగా, బాలుర ట్రోఫీని మధ్యప్రదేశ్‌కు చెందిన అక్షత్ దోహ్రే కైవసం చేసుకున్నాడు. 29 యిఆర్ అండర్-18 ఉత్తమ డబుల్ హ్యాండర్ ట్రోఫీని టీవోసీ మైసూర్‌కు చెందిన నిఖిల్ మాందవ్కర్-సత్యం ఝా ద్వయం గెలిచారు. 420 అంతర్జాతీయ ఓపెన్ విభాగంలో తెలంగాణకు చెందిన తనుజా కామేశ్వర్-గణేష్ పీర్లట్ల, మధ్యప్రదేశ్ సెయిలర్లు దివయాన్ని మిత్రా-అనిరాజ్ తొలి రెండు స్థానాలతో స్వర్ణం, రజతం అందుకున్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ సబావట్ రాజేందర్



**(ప్రజా జ్యోతి జూలై20/తలకొండపల్లి)** యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన సభావట్ రాజేందర్ తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్నాస్ తాండకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు పదవికి శనివారం ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో యూనివర్సిటీలో ఉద్యమాలు చేసిన రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు.రైతు బాంధవుడు,రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబంధించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని,ఈ నెలాఖరు వరకు1.5 లక్షలు,ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని రాజేందర్ పేర్కొన్నారు.

## నిరుద్యోగ మహాధర్నాలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు



**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్క్ వద్ద నిరుద్యోగ మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు బండారి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం ఆందోళన చేస్తున్న బీజేవైఎం కార్యకర్తలపై నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం అని అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి దళిత మోర్చా మండల ఉపాధ్యక్షుడు ప్రకాష్ ,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, శివకుమార్, రమేష్, విష్ణు వర్ధన్ రెడ్డి, మహేష్ చారి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఎం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. చేవెళ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు జాగ్రత్త పాటించాలి



**సంగారెడ్డి జూలై 20 (ప్రజా జ్యోతి )** రాయికోడ్ మండల పరిధి గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని ఏఈ ఎండి ముఖిద్ హెచ్చరికలు చేశారు. ఇండల్లో విద్యుత్ వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ వైర్లు, స్టే వైర్లు ముట్టుకోరాదన్నారు. చేతులు ,కాళ్లు తడిగా ఉన్నప్పుడు కరెంటు స్విచ్ లను వేయరాదన్నారు. ప్రజలందరూ విద్యుత్ స్తంభాలకు సపోర్టు వైర్లకు దూరంగా ఉండాలన్నారు. రైతులు బోరుబావుల ట్రాన్స్ఫార్మర్ దగ్గర వెళ్ళకూడదని, మోటర్ స్టార్టర్ ఆన్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ వైర్లు తెగిన ఎటువంటి సమస్యలు ఉన్న విద్యుత్ సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.

# ఇదిగానిపల్లి రైతు వేదిక వద్ద పాలాభిషేకం

- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**రాజాపూర్ జులై 20 (ప్రజాజ్యోతి):-** సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలో భాగంగా గురువారం లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ కావడం పట్ల శనివారం రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామ సమీపంలో గల రైతు వేదిక వద్ద పలువురు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. పాలాభిషేకం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ పంచాక్షరి, పిసిసి సోషల్ మీడియా శివకుమార్, యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, ఎల్. జగన్, బీసీ గ్రామ అధ్యక్షులు రాములు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శశి, బాలకిషన్, నాగయ్య, రాములు, నవీన్ రెడ్డి, అంజయ్య, కిషన్, సోషల్ మీడియా వంశీ, గంగాధర్ రెడ్డి, బైండ్ల శీను, తిరుపతయ్య గౌడ్, శేఖర్ యాదవ్, కిట్టు, శ్రీశైలం, బాలకిషన్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి

- ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, బాల్ రాజ్



**రాజాపూర్ జులై 20(ప్రజాజ్యోతి )** విద్యా సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ, విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ధనదాహంతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నా... ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రతిభ పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల్ కార్యదర్శి రాఘవేందర్ ఏబీవీపీ నాయకులు హన్మగల్ల బాల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా నోటుబుక్కులు తదితర వస్తువులను విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని అధిక ఫీజులు వసూలు చేయకుండా చూడాలని ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, బాల్ రాజ్ లతోపాటు విగ్నేష్, అనిల్, శ్రీధర్, హరీష్, సాయి, శ్రీకాంత్ తదితరులు పేర్కొన్నారు.

# చేవెళ్ల కృతజ్ఞత సభ లో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

- రాబోయే స్థానిక ఎలక్షన్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా విజయం సాధిస్తేనే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుంది

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి



**షాబాద్ ప్రజా జ్యోతి జులై** (20)ప్రతి గ్రామంలో ప్రతి బూతులో ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీకి ఊహించని విధంగా ఓట్లు వచ్చాయంటే ఏ విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కష్టపడ్డారో మనకు నిదర్శనం మందు ఉంటేనే బి ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తది, డబ్బు ఉంటేనే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తది కానీ కార్యకర్తలతో పని చేసే ఒకే ఒక్క పార్టీ భారతీయ జనతా పార్టీ అని సంచలన వాక్యలు చేసిన జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎలక్షన్ లో సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిస్తేనే ఈ గెలుపుకు అర్థముంటుంది రాబోయే ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే స్థానిక ఎలక్షన్ లో గెలిస్తేనే మనం అధికారంలోకి వస్తామని తెలిపారు రాబోయే స్థానిక ఎలక్షన్ లో సర్పంచ్, ఎంపీటీసీ లుగా విజయం సాధించాలన్నారు ముఖ్యంగా షాబాద్ మండలంలో చాలా మంది అనుకుంటారు పార్టీ లేదు అని కానీ భారతీయ జనతా పార్టీకి 3000 వేల ఓట్ల లీడ్ ఇచ్చినం అంటే కార్యకర్తలు ఏ విధంగా పని చేసారో అర్థమవుతుంది షాబాద్ మండలం లోని గోల్లూరుగూడెంలో బిజెపి కార్యకర్తలే లేరు కానీ బిజెపి పార్టీని గెలిపించాలి నరేంద్ర మోదీని బలపర్చాలని ప్రజలలో నమ్మకం ఏర్పడింది ఈ నమ్మకాన్ని ఆశిస్తూ రాబోయే తెలంగాణ రాష్ట్రంలో రబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుందాం అన్నారు.



# కేశవరావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య





**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా శనివారం ప్రమాణస్వీకారం చేసిన మాజీ ఎంపీ కే కేశవరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేశవరావును శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని కలిసిన సున్నపు వసంతం





**చేవెళ్ల జూలై 20(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాజీ కేంద్రమంత్రి దీపాదాస్ మున్షీని టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం శనివారం గాంధీభవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శాలువాతో సన్మానించారు.

## వివాహాలు ఆలస్యం ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో 21 వ తేదీన ఆదివారం చిలుకూరు బాలాజీలో ప్రత్యేక పూజలు లేవు?

- చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పంతులు



**మొయినాబాద్ జులై 20 (ప్రజాజ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని శనివారం ఉదయం చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... చిలుకూరు బాలాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలు లేవు భక్తులు గమనించాలి. అది ఈ సంవత్సరం ఏప్రిల్ 21-04-2024 అప్పుడు పెట్టిన పాత వీడియోని. ప్రతి నెల 21 ఉంది అని ప్రచారం చేస్తున్నారు. కొందరు అలాంటి కార్యక్రమాలను బాలాజీ టెంపుల్ లో లేవు వివాహాలు ఆలస్యం అవుతున్నందున 21వ తేదీన ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృత స్థాయిలో ప్రచారం అవుతుంది. అవి నిజం కావు. అని వివరణ ఇచ్చిన ప్రధాన అర్చకులు రంగరాజన్.

# ఎంసి పల్లిలో అమ్మ మాట - అంగన్వాడి బాట



**శామీర్ పేట్, జులై 20 (ప్రజాజ్యోతి)** అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. శనివారం మండల కేంద్రం మూడుచింతపల్లి గ్రామంలో సెక్టర్ లెవల్ కార్యక్రమంలో భాగంగా చిన్నరులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులందరిని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, విద్యతో పాటు, పౌష్టికాహారం అందిస్తారని తెలిపారు. ఈ ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఉదయ శ్రీ, సూపర్ వైజర్ శారద, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కేశవరావుని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జులై 20:** నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియామకమైన మాజీ ఎంపి కె.కేశవరావుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.ఎస్ ఎ.సంపత్ కుమార్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి



**ప్రజా జ్యోతి జులై 20 చిన్నంబావి:-** చిన్నంబావి మండల ప్రజలు అధిక వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి, తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా మండల ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకి రావద్దని,పాత మట్టి మిద్దె ఇండ్లలో నివాసం ఉండా రాదని,గ్రామాల్లో వుండే విద్యుత్ స్థంబాల దగ్గరకు వెళ్ళకండి అని రాగల వర్షాలను దృష్టిలో పెట్టుకొని మండల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేసే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ వదిలిపెట్టదు

– బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి



**వనపర్తి, జులై 20 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ వ్యవసాయ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను కెసిఆర్ పదేళ్లలో అప్పుల ఊబిలోకి నెట్టి వేస్తే వంద రోజులలో ఆరు గ్యారంటీల మాటున 420 హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంలో ఉన్న ఉత్సాహం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై లేదని ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం పక్కదారి పట్టించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి రుణమాఫీ చేశానని కాంగ్రెస్ గొప్పలు చెబుతుందని రైతులందరికీ ఏలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని పట్టాదారు రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని రైతు కూలీలకు 12,500 ఆర్థిక తోడ్పడు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల విద్య భరోసా కార్డు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రతి నిరుద్యోగికి 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎండమావిగా మారాయని ఏడు నెలలైనా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని రేషన్ కార్డు లేకపోవడం వల్ల గ్యాస్ కనెక్షన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన ఉచిత రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఆందోళనలో ఉన్నారని జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారుల డీడీలను తిరిగి ఇవ్వాలని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీకి 3,500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటికి పునాదివేయలేదని లబ్ధిదారుల ఎంపిపై దృష్టి లేదని జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు ప్రకటించి ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మున్నూరు రవీందర్ బి శ్రీశైలం జ్యోతి రమణ చిత్తారి ప్రభాకర్ ఏ.రామన్ గౌడ్ కె.మాధవరెడ్డి గౌని హేమారెడ్డి ఏ సీతారాములు బండారు కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి బండారు కుమారస్వామి సుమిత్రమ్మ బాశెట్టి శీను ధారా సింగ్ శ్రీనివాస్ గౌడ్ ముప్పూరి చెన్నయ్య బోయల రాము పెద్దిరాజు శ్రీనివాస్ రెడ్డి మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా శ్రీనివాస్ రెడ్డి రాఘవేందర్ గౌడ్ ప్రవీణ్ కుమార్ రవి నాయక్ ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి

– అవగహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని





**వనపర్తి టౌన్, జులై 20 (ప్రజా జ్యోతి):** రహిత సమాజం రూపుదిద్దుకోవాలని వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్లకు పాల్పడితే ఎన్నో అనర్థాలు, దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ పిల్లలను శారారికంగా, మానసికంగా వేధించడం తో పాటు అనేక ఇబ్బందులకు పాల్పడడం సరి కాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయవ్యవస్థలో చట్టాలు రూపొదిద్దుకున్నామని వివరించారు. తమిళనాడు, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యేక చట్టాలను ఇందుకోసం తీసుకొచ్చారన్నారు. 1999 లో విశ్వ జాగృతి మిషన్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజనాల కేసు నమోదయిందని ఇందుకోసం 2021లో తీర్పు వెలువరించారని చెప్పారు. విద్యార్థులను ఆటపట్టించడం, అసభ్యంగా ప్రవర్తించడం, రౌడీలాగా క్రమశిక్షణ రహితంగా వ్యవహరించడం, అవమాన పరచడం ర్యాగింగ్ కు సహకరించడం, ప్రేరేపించడం వంటివి ర్యాగింగ్ నేరం కింద వస్తుందని చెప్పారు. నేరపూరితంగా, బలవంతంగా దాడి చేయడం అక్రమ నిర్బంధ గాయపరిచడం బలవంతంగా అఘాయిత్యాలకు పాల్పడం వంటివి ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్ పాల్పడితే 6 నెలల నుంచి 10 ఏండ్ల వరకు జైలు శిక్ష ఉందని 2000 మొదలుకొని 50 వేల వరకు జరిమాన విధిస్తారని చెప్పారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్.18001805522 నెంబర్ ను ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కార్యనిర్వాకురాలు కవిత మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి మళ్లించాలని, ఆకతాయిల పనులకు దూరంగా ఉండాలని సూచించారు. సఖి కేంద్రం ద్వారా మహిళా బాధితులకు అందే సేవలను వివరించి అవగాహన కల్పించారు. సమాజంలో పీడనకు బాధలకు గురై మహిళలు సఖి కేంద్రంను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందుకోసం 181 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, డి కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ డా జగదీశ్వర్, కళాశాల సిబ్బంది విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టును సందర్శించిన వనపర్తి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్









**వనపర్తి, జులై 20 ( ప్రజా జ్యోతి):** నది పరివాహక లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజన్ వ్యాధుల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అమరచింత మండలం నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సంపద వనాలు ఉపాధి హామీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్ల సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ,డి ఆర్ డి ఓ తహసీల్దార్,ఎంపీడీవో, అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)20 జూలై:** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమ త్తంగా ఉండాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సూచించారు.ప్రభుత్వ అధికారులు ముందు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందించాలన్నారు.ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,విధి లేని పరిస్థితులలో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

# శాన్వి హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మహబూబ్ నగర్ జూలై 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) శాన్వి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ చిల్డ్రన్ డాక్టర్ విద్యాధరి అధ్వర్యంలో శని వారం జిల్లా కేంద్రంలోని టిన్ని టాట్స్ చిల్డ్రన్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు సుమారు 50 మంది పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

– మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

– సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు



వనపర్తి టౌన్, జూలై 20 (ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ %ఆ% వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కమిటీ సమావేశం శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ఆ% వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటీయూ, జిల్లా అధ్యక్షులు, మండ్ల రాజు మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కోవ్వోత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని వారు అన్నారు. గ్రామపంచాయతీ పెండింగ్ వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తే, 150 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామని చెప్పారని తెలిపారు. కానీ అవి జీవోలకే పరిమితం అయ్యాయనీ ఇంతవరకు కార్మికుల అకౌంట్లో పడలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జులై నెల వరకు వేతనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులకు అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని సబ్బులు, నూనెలు, యూనిఫామ్, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలని మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000/- ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించాలని ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల కు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నాయకులు హనీఫ్, శీను, దాసు, బాలస్వామి, పుల్లయ్య, రాజు, జములయ్య, బద్రు, నారాయణ, నరసింహ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజినపల్లి మండలంలో చిరుత పులుల కదలికలు

– భయాందోళనలో ప్రజలు

నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)20 జూలై: లినాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ పంట పొలాల పరిసర ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా చిరుత పులులు సంచరించడం తీవ్ర కలకలం రేపుతోంది.గత శుక్రవారం సాయంత్రం గ్రామానికి చెందిన రాములు అనే రైతు తన వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్ళగా అక్కడ చిరుత పులి కనిపించిందని చిరుతను దూరం నుంచి తన ఫోన్లో రైతు వీడియో తీసీ విషయాన్ని గ్రామ-స్తులకు తెలుపడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు.చిరుత పులులు ఆహారం కోసం వేటాడుకుంటూ పక్కనే ఉన్న రైతుల పొలాల వద్దకు వస్తున్నాయని, అధికారులు స్పందించి పంట పొలాలలో సంచరిస్తున్న చిరుతపులులను బంధించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

– రైతు రుణమాఫీలో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం

– సాగు చేసే ప్రతి రైతన్నకు రైతు భరోసా – ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి, జూలై 20 (ప్రజా జ్యోతి): ఎన్నికల హామీలో ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షాన పని చేసే ప్రభుత్వంగా తెలంగాణ రాష్ట్రం దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖిల్లా గణపురం మండల పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కావలసిన చర్యలు చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ క్యామా వెంకటయ్య, మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాములు, కృష్ణయ్య, విజయ్ కుమార్, డీలర్ రమేష్, కృష్ణారెడ్డి, ప్రకాష్, రవి, లక్ష్మారెడ్డి, వెంకట్రెడ్డి, నరేందర్ రెడ్డి, మనిగిళ్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, ఓమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి



దేవరకద్ర, జూలై 20 (ప్రజా జ్యోతి) విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తల్లిదండ్రులను కోరారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే క్రమశిక్షణతో మెలిగి, చదువులో రాణించడం కోసం తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా ప్రతిరోజుబడికి పంపాలని, ఇంటిదగ్గర విద్యార్థులు చదువుకోవడం కోసం ఇంటిలో "రీడింగ్ కార్నర్" ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు విద్యార్థులచే ఇంటి దగ్గర చదివించాలని, బడిలో చదివిన అంశాలను తల్లిదండ్రులు పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు, ఇతర సహ పాఠ్యాంశాలలో రాణించడానికి, విద్యార్థులు అన్ని అంశాలలో అభివృద్ధి చెందడానికి పాఠశాల విశేషంగా కృషి చేస్తుందని, ఇందుకు తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. సెల్ ఫోన్ లో "ఇంటింటా చదువుల పంట" అనే యాప్ ను డౌన్లోడ్ చేసుకుని విద్యార్థులకు చదువు నేర్పుకునేందుకు ఈ యాప్ ను ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఉచిత పాఠ్యపుస్తకాలు, దు-స్తులు, భోజనం, రాగిజావ, గుడ్లు, ఉచిత విద్య తదితర సౌకర్యాలను ప్రభుత్వ సమకూరుస్తుందని వివరించారు. మొక్కై వంగనిదే మానై వంగుతుందా? అనే సామెతను ఆచరణలో పెట్టి విద్యార్థులను చిన్నప్పుడే సరైన మార్గంలో ఉంచడం కోసం, క్రమశిక్షణతో చదువు నేర్చుకోవడం కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని, విద్యార్థులకు చదువు నేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులుగా మేము చూసుకుంటామని హామీని ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, తమ పిల్లలు స్వయం శక్తితో ఎదిగేటట్లు ఉపాధ్యాయులు సరైన సూచనలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్, రవి నాయక్, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి



దేవరకద్ర, జూలై 20 (ప్రజాజ్యోతి) పక్షపాతంతో బాధపడుతున్న అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బుడగ జంగం రామచంద్రయ్యను శనివారం సాయంత్రం అడ్డాకుల జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మందడి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, అడ్డాకుల మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, మాజీ ఎంపీటీసీలు చంద్రయ్య, గణేష్, నాయకులు శ్రీరాములు, బొడ్డు రమేష్, శ్రీధర్ యాదవ్, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, మన్యంకొండ, విఠల్, శివరాజు, కుర్మన్న, పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవిత లక్ష్యాల వైపుకు నడవాలి

– నిరంతరం సాధన తో కూడిన చదువు అవసరం – సీనియర్ సివిల్ జడ్జి సబిత



నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)20 జూలై: లివిద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి ఎదగాలని,జీవిత లక్ష్యాల వైపుకు నడవాలని,నిరంతరం సాధన తో కూడిన చదువు ఎంతో అవసరమని సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు.శనివారం తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి సబిత విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థి విజయం సాధించాలని పట్టుదల పెట్టుకుంటే చదువుపై శ్రద్ధతో నిరంతరం సాధన తో కూడిన చదువు అవసరమని,తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున వారి ఆశయాలకు అనుగుణంగా చదివి వారి కలలను నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు.సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై ముగ్ధ చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారని తమ భవిష్యత్తుకు అవసరమున్న మేరకే సామాజిక అంశాలను ఉపయోగించుకోవాలని అలా కాకుండా కాలక్షేపంగా మార్చుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు.ప్రతి విద్యార్థి తమ జీవితంలో మంచి నీ స్నేహితుడిగా మలుచుకుంటూ చెడును దూరంగా ఉంచాలని అన్నారు.....జిల్లా విద్యాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు బుక్స్ రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందని వాటన్నిటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్వత్ రెడ్డి,ఎం ఇ వో భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాస్ గుప్తా,మధు,భవాని భాయ్,పవన్,శివరాం



# విద్యార్థులను జాతీయస్థాయి పోటీలకు ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**-నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)20 జూలై:** విద్యార్థులను రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ఆయా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ దావత్ సంతోష్ అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పరిపాలన అధికారి కార్యాలయంలో ఇన్స్పైర్-మానక్ అవార్డుల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞానిక అంశాలపై ఆసక్తిని పెంచడం సుజనాత్మకతను ఆలోచనలను పెంపొందించేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇన్స్పైర్ మానక్ అవార్డులను అందజేస్తుందన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో చదివే ఆరవ పదవ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లను పంపించి విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ప్రోత్సహించాలన్నారు.2024 25 సంవత్సరానికి గాను ఇన్స్పైర్ మానక్ అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అదేవిధంగా విద్యార్థులు తమ సుర్యరాత్మకమైన ప్రాజెక్టులను ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి గానూ ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ కచ్చితంగా ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ఆలోచన ఆధారంగా వాటిలో ఐదు అత్యున్నతమైన ఆలోచనలు ఎంపిక చేసి సెప్టెంబర్ 15 తేదీ వరకు విద్యార్థుల ప్రాజెక్టు వివరాలను వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న పాఠశాలల లాగిన్ ద్వారా గడువులోగా నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆదేశించారు.

### రైతు రుణ మాఫీ, వర్షాల వల్ల ఏర్పడే

# సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్స్

– కంట్రోల్ రూమ్ నంబర్స్ 08545 – 220351, 08545-233525

– జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి, జులై 20 (ప్రజా జ్యోతి):** ఎడతెరపి లేని వర్షాల వల్ల ఇబ్బందులు, రైతు రుణమాఫీ కి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శనివారం ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్ 08545 – 220351, 08545-233525 జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి. కాబట్టి ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సమస్యలు ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. అదేవిధంగా రైతు రుణ మాఫీ లో రైతులకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడం జరిగిందని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్గాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టరేట్ లో పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారం మొత్తంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో మట్టి మిద్దెలు తడిచి కూలిపోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాతబడి, శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అదేసమయంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వృత్తిలో రాణించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించాలి

– ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**-నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)జూలై 20:** లివృత్తిలో రాణించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించాలని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం క్యాంపు కార్యాలయంలో ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఫోటో చిత్రీకరణలు అనేక మార్పులు వస్తున్నాయని వాటిని అధ్యయనం చేసేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఫోటో వీడియో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నాన్ని ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని అన్నారు

# ఘణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను వేగవంతంగా చేపట్టాలి

– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి, జులై 20 (ప్రజా జ్యోతి):** ఘనపసముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను వేగవంతంగా చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంకాలం ఎమ్మెల్యే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం లో సైతం ఘణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. రిజర్వాయర్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎంఎల్ఏ ఎలాంటి ఆటంకం లేకుండా వేగవంతంగా చేపట్టాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మధుసూదన్ రావు ఎఈ లు వెంకటేష్ భరత్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలపై అత్యాచారం చేసిన వారిని శిక్షించాలి



**-నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 20 జూలై:** కూలీలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.అచ్చంపేట బల్మూరు మండలానికి చెందిన ఇద్దరు మహిళ కూలీలను ఇంట్లో పని ఉందని చెప్పి పని పూర్తయిన తర్వాత కారులో కూలీలకు మాయ మాటలు చెప్పి శ్రీశైలం హైవే దగ్గర హాజీపూర్ సమీపంలో మహిళలను బలవంతంగా మద్యం తాగించి వారిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని,నిర్భయ అభయ అనేక మహిళా రక్షణ చట్టాలు ఎన్నో ఉన్నా అత్యాచారాల నివారణలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషలను అత్యంత కఠినంగా శిక్షించాలని కూలీలకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించి వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

# కోస్గిలో అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లాకలెక్టర్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై20:**నారాయణపేట జిల్లాలోని కోస్గి పట్టణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో టీయుఎఫ్ఐడిసి నిధులతో పలు నిర్మాణ పనులను చేపడుతున్నారు.రూ. 50 లక్షలతో బ్యాడ్మింటన్ కోర్టును నిర్మిస్తున్నారు. శనివారం కలెక్టర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అలాగే రూ.180 లక్షలతో కోస్గి మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టే స్థలాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇక గుండ్లపల్లి చౌరస్తా నుంచి జిన్నారం గ్రామం వరకు రూ. 2 కోట్లతో నిర్మించాల్సిన బీటీ రోడ్ పనులను రద్దు చేసి, ఆ నిధులతో ఇతర అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం

'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' ప్రారంభోత్సవంలో సీఎం

**జూలై 20 ( ప్రజాజ్యోతి)నారాయణపేట జిల్లా : ఊట్కూర్ మండలం..** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నదే ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏ నిరుద్యోగ సమస్య అయితే తెలంగాణ ఆకాంక్షకు బలమైన కారణమైందో ఆ సమస్యను పరిష్కరించే దిశగా అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన జాబ్ క్యాలండర్ను ప్రకటించబోతున్నామని చెప్పారు. ప్రతి ఏటా మార్చి 31 లోగా అన్ని శాఖల్లో ఏర్పడిన ఖాళీలను తెప్పించి జూన్ 2 నాటికి నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9 లోపు నియామక పత్రాలను ఎంపికైన అభ్యర్థుల చేతుల్లో పెట్టాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సీఎం చెప్పారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" కార్యక్రమాన్ని సీఎంగారు లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. సింగరేణి సంస్థ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సివిల్స్లో ప్రిలిమ్స్ సాధించి మె-యిన్స్కు ఎంపికైన యువతీ యువకులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తారు. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తుందని ముందు ప్రభుత్వంపై విశ్వాసం.



# శతాధిక వృద్ధురాలు మృతి



ప్రజా జ్యోతి :- జూలై 20చిన్నంబావి:- మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో శతాధిక వృద్ధురాలు పెరుమాళ్ళ రాములమ్మ (105) మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి అయ్యి శనివారం సాయంత్రం 5 గం"మృతి చెందారు.మృతురాలు రాములమ్మ ఎర్ర బురాణోద్దీన్ దర్గా సమకలికురాలు కావడం విశేషం. వ్యవసాయ కూలీగా కొనసాగుతూ అలాగే మోదుగ ఇస్తరాకు సేకరణ కోసం నిత్యం 5 కిలోమీటర్ల మేర కాలినడక నడవడంతో తను ఇంత కాలం ఆరోగ్యంగా కొనసాగారు. కృష్ణా నదిలో నీటి లో మునిగిన పాత జటప్రోలు సంస్థానాదిశుల కాలం నాటి చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. కొంతకాలం క్రితం కాలు విరగడంతో మంచానికి పరిమితం కావడంతో తన ఆరోగ్యం క్షిణీ%శీ%చి మృతి చెందడం జరిగింది.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ నందికర్



ప్రజా జ్యోతి జూలై 20 విపనగండ్ల:- విపనగండ్ల మండలం లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నందికర్, సూచించారు.రాగల 24 గంటల్లో భారీ వర్షాలు వున్నందున ముందు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తక్షణమే సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉంది అని,అవసరమైతే 100 కి కాల్ చేయాలని సూచించారు.ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలి పోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,విధి లేని పరిస్థితులలో ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.విద్యుత్ స్థంబాల కు దూరంగా ఉండాలని,సమస్యలు ఏమైనా వుంటే ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని ఎస్ఐ నందికర్,సూచించారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

– శోక సంద్రంలో కుటుంబీకులు



శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 20బీ వ్యవసాయ పొలం వద్ద గడ్డి కోస్తూ,,, విద్యుత్ షాక్ కు గురై రైతు మృతి చెందిన సంఘటన అల్లిపూర్ గ్రామంలో చోటుచేసుకుంది,శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన చింతకాయల చంద్రమౌళి (50) తండ్రి పోచయ్య,శనివారం నాడు పెద్ద కొడుకు నవీన్,చిన్న కోడలు రాధా,తో కలిసి వ్యవసాయ పొలం వద్ద గడ్డి కోస్తూ అందులో ఉన్న విద్యుత్ తీగని గమనించకపోవడంతో విద్యుత్ షాక్ గురయ్యాడని గమనించిన కొడుకు మోటర్ స్టార్టర్ ఆఫ్ చేసి వచ్చి చూడగా,తండ్రి చంద్రమౌళి మృతి చెందాడని నవీన్ తెలిపారు, పై విషయమై ఎస్సై మహిపాల్ రెడ్డిని వివరణ కోరగా ఫిర్యాదు అందింది అని కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నమని తెలిపారు,

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

– జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్



పాపన్నపేట,జూలై 20(ప్రజాజ్యోతి): చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యా శాఖాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు.పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని,ఇంటి దగ్గర చదువుకునే వాతావరణం కల్పించాలన్నారు.ఇంట్లో చదువుకునే అభ్యాస మూలను ఏర్పాటు చేయాలని,విద్యార్థులను టివీలకు దూరంగా ఉంచాలని సూచించారు.ఇంటింటా చదువుల పంట కార్యక్రమ ప్రత్యేక యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సాధన చేయించాలని తెలిపారు.ఇందులో భాగంగా మండల విద్యాధికారి నీలకంఠం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీరాం భవాని,ఉపాధ్యాయులు వెంకటేశం, నాగరాజు, అంజాగౌడ్, నింగప్ప,ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, రియాజ్,మంగ నర్సింలు,మోహన్ రావ్, యాదయ్య, రమేష్,కృష్ణ కాంత్, అనిల్, పద్మ,సుభాష్,శ్రీనివాస్,లక్ష్మణ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవ



పాపన్నపేట,జూలై 20(ప్రజాజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం ఏడుపాయల వనదుర్గ క్షేత్రంలో వైభవంగా పల్లకీసేవ నిర్వహించారు.అర్చకులు శంకర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా..రాజగోపురం, ఈశ్వరాలయం ముందు నుండి పల్లకీ సేవ కన్నుల పండువగా సాగింది. దయచూడమ్మా..దుర్గమ్మా తల్లి అని వేడుకున్నారు .ఆలయ చైర్మన్ బాలాగౌడ్,ధర్మకర్తలు ఉప్పరి వెంకటేశం, రాగిచక్రపాణి, మనోహర్, రఘువీర్,యాదగౌడ్, సిబ్బంది మధుసూదన్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువత అధ్యక్షుని జన్మదిన వేడుకలు



కొల్చారం ప్రజాజ్యోతి : మండలం బిఆర్ఎస్ యువత అధ్యక్షులు సంతోష్ రావు జన్మదిన వేడుకలను మండల యువత ఆధ్వర్యంలో. శనివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకుని ఆలయ పురవీతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోతంశెట్టిపల్లి చౌరస్తాలో వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు హాజరై శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్నారని రాబోవు రోజుల్లో మరింత ఉన్నత పదవుల్లో రానించి కొనసాగాలని దీవించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్, మాజీ సీడీసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏడుపాయల డైరెక్టర్లు కొమ్ముల యాదా గౌడ్, బాగా రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని), ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి సోమ నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు సిద్దిరాములు రాజా గౌడ్, గౌరీశంకర్,చిట్యాల యాదయ్య, దన్ రాజ్,సురేష్ గౌడ్ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మూడేళ్ల పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

జగదేవపూర్, జులై 20(ప్రజాజ్యోతి): మూడేళ్లలో పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడికి పంపించాలని సిడిపిఓ సరిత పేర్కొన్నారు. అమ్మ మాట.. అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం జగదేవపూర్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో అమ్మ మాట.. అంగన్‌వాడీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడేళ్లు నిండిన పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని, ప్రైవేటు పాఠశాలలకు పంపించవద్దని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని వివరించారు. ప్రైవేట్ పాఠశాలకు పిల్లలను పంపించు డబ్బులను వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యను అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ సేవలకు ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు భవానీ, రజిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం

- 'రుణమాఫీ' రైతుల మదిలో చిరస్థాయిగా నిలుస్తుంది
- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ జులై 20 (ప్రజాజ్యోతి)** ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఇప్పటివరకు లేని విధంగా 70 లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలు మాఫీ అవడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మేలు చేయడానికి రైతు రుణమాఫీ చేస్తే అభినందించకుండా విమర్శించడం స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డికి తగదు అన్నారు. రుణమాఫీతో రైతులంతా సంతోషంతో పండగ చేసుకుంటున్నారు. జులై 18న ప్రారంభించిన రుణమాఫీ రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. రాష్ట్రంలో పదేళ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం 28 వేల కోట్ల రుణమాఫీ చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులెత్తేసారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేలకోట్లు దోపిడీ తప్పా కెసిఆర్ పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా, ఆర్థిక వనరుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్న ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రారంభించింది. గత ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే మెదక్ జిల్లాకు, నర్సాపూర్ నియోజకవర్గనికి ఏమీ అభివృద్ధి చేశారని హరీష్ రావును, సునీత రెడ్డిని ప్రశ్నించారు. సునీత రెడ్డికి ప్రోటోకాల్ పై పదవి పై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. గత ప్రభుత్వంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు ప్రోటోకాల్ విమర్శించలేరా. కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరావు రేపు ఏ పార్టీలో ఉంటావో అని ఎద్దేవా చేశారు. రీజినల్ రింగ్ రోడ్, కొండపోచమ్మ, కాళేశ్వరం భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుందని న్యాయం జరిగేలా చూస్తామని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కర్ణాకర్ రెడ్డి, శేషసాయి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సఫాయి అప్నా భీమారీ భగావోలో భాగంగా హ్యాండ్ వాష్ పై అవగాహన






**హుస్నాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో 15వ వార్డులోని కృష్ణవేణి టాలెంట్ (మాంటిస్సోరి) స్కూల్లో సఫాయి అప్నా భీమారీ భగావో అనే కార్యక్రమంలో భాగంగా హ్యాండ్ వాష్ (చేతులు శుభ్రంగా కడుక్కోవడం) ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న హాజరు కావడం జరిగింది. విద్యార్థినులతో చేతులు కడిగే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రతి స్కూల్ లో హ్యాండ్ వాష్ పై ప్రోగ్రాం ఏర్పాటు చేసుకొని పిల్లలందరికీ అవగాహన చేయాలని అన్నారు. స్కూల్ పిల్లలు, పట్టణ ప్రజలందరూ కూడా ఫుడ్ తినక ముందు తిన్న తర్వాత, మలమూత్ర విసర్జన చేసిన తర్వాత, గృహిణి లు వంట చేసేముందు చేసిన తర్వాత, మొదలైన పనులు చేసిన తర్వాత చేతులు శుభ్రపరుచుకోవాలి అన్నారు. చేతులు శుభ్రం కడుక్కోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్, కోఆప్షన్ మెంబర్స్ అయిలేని శంకర్ రెడ్డి, ఆయుబ్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ సూపర్వైజర్ శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ సాంబరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు



**సిద్దిపేట (మిరుదొడ్డి):ప్రజాజ్యోతి :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మీరు దొడ్డి మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు . అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైండ్ల పంబల వారి ముత్యాలతో డప్పు చప్పుల మధ్య యువత కేరింతలతో శివసత్తుల ఊరేగింపుతో మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని మాంకాళి అమ్మవారిని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కోరికలు తీర్చాలని మొక్కుకున్నారు. అనంతరం మిరుదొడ్డి గ్రామానికి చెందిన కుంట నారాయణ అమ్మవారికి వెండి కెరటం ను అమ్మవారికి అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శిథిలావస్థలో వాటర్ నిర్మాణం

- పట్టించుకోని అధికారులు



**సిద్దిపేట( మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని మిరుదొడ్డి మండలం మల్లు పల్లి గ్రామం చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్లు పల్లి గ్రామంలో పాత వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని ఉన్నత అధికారులు తెలిపిన పట్టించుకోవడం లేదని గ్రామంలో అంటున్నారు. గ్రామంలో నూతనంగా నూతనంగా వాటర్ ట్యాంక్ ను నిర్మించిన ఉన్నతాధికారులు నీరును ట్యాంకులోకి ఎక్కించకుండా శిథిలావస్తున్న ట్యాంకు ఎక్కించడం వలన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన నిమ్మకు నేరెత్తినట్లు వివరించడం సరికాదని అన్నారు. మల్లుపల్లి గ్రామ చెందిన ప్రజలు ఉన్నతాధికారి తెలిపిన పట్టించుకోవడంలేదని ఆవేదనతో చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వాటర్ ట్యాంకు నిర్మాణం శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను తొలగించి నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ కు నీరును ఎక్కియాలని గ్రామస్తులు తెలుపుతున్నారు. శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలిపోతుందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును నీటి కలెక్షన్ ను కలుపాలని

# పేదల కోసమే ఉజ్వల శ్రీ

- బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ కాంత్



**జగదేవపూర్, జులై20(ప్రజాజ్యోతి):** పేద ప్రజల కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఉజ్వలశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టారని బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ కాంత్ పేర్కొన్నారు. శనివారం జగదేపూర్ మండల్ ధర్మారం గ్రామంలో ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన ఉజ్వల శ్రీ పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల జీవితంలో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఉచితంగా పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు బిజెపి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారం బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు వట్టెల బాలమల్లు యాదవ్, సీనియర్ నాయకులు పైతర నరసింహారెడ్డి, పార్టీ కార్యకర్తలు చిట్టమైన కృష్ణ ,ఇటమైన హరీష్ , గజం కుమార్ , జగదేపూర్ బిజెపి పార్టీ కార్యదర్శి బత్తుల వెంకటేశం, ఇష్టమైన శీను తదితరులు పాల్గొన్నారు.

## మహాసముద్రం గండిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**హుస్నాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో మహాసముద్రం గండి ప్రాంతంను సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ గరీమా అగర్వాల్ శనివారం పర్యటించి పరిశీలించారు. రాములపల్లి గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకంలో భాగంగా మామిడి తోటల పెంపకం తీరును పరిశీలించారు. అనంతరం పోతారం (ఎస్) గ్రామంలోని నానో ఓవెన్ బ్యాగ్స్ యూనిట్, పేపర్ ప్లేట్స్ తయారీ యూనిట్, గార్మెంట్స్ యూనిట్ ల ను సందర్శించి యూనిట్లు ఏ విధంగా నడుస్తున్నాయని అలాగే మార్కెటింగ్ ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలి ఇంకా మహిళలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెద్ద మొత్తంలో యూనిట్ లను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షులు బంక చందు, ఐలయ్య, పట్టణ కౌన్సిలర్ చిత్తారి పద్మ, సిద్దిపేట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, అడిషనల్ డిఆర్డిఓ మధుసూదన్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కర్ణాకర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏపిఎం శ్రీనివాస్ గౌడ్, సీసీ లు రవీందర్, అశోక్, వివోఏ కనక తార, వివో అధ్యక్షురాలు యమునా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు రుణమాఫీ తో మల్చెరువు తండాలో సంబరాలు

– సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



**హుస్నాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్చెరువు తండాలో రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్త గుగులోతు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. తండాలలోని గిరిజనులు, పొలాల వద్ద వరి నాట్లు వేస్తున్న రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వాలు చేయని రీతిగా రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయడం సంతోషకరమన్నారు. మొత్తం రాష్ట్రంలోనే రైతు రుణమాఫీలో హుస్నాబాద్ నియోజకవర్గానికి రెండవ స్థానంలో అత్యధిక నిధులు మంజూరు చేయించడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈసారి రుణమాఫీ వర్తించని రైతులకు రెండవ దఫాలో రుణమాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా సంపత్, బానోతు రాజ్ కుమార్, బానోతు చరణ్, భద్రవ్వ, భూక్య గమ్మి, బానోతు చిలికి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బీఆర్ఎస్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు



**హుస్నాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి):** బిజెపి, బీఆర్ఎస్ లకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్లు కేటాయించి నెల వ్యవధిలోనే 3 విడతలుగా రుణమాఫీ చేయడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. మొదటి దశలో ఈనెల 18వ తేదీన దాదాపు 7 వేల కోట్ల రుణమాఫీ లక్షలు రుణాలు గల రైతులకు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం సాహసోపేత చారిత్రాత్మకమైన నిర్ణయంగా భావిస్తున్నాం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి పది సంవత్సరాలు గడిచిన పూర్తిగా మాఫీ చేయలేదని, జమ చేసిన డబ్బులు మిత్తికి కూడా సరిపోలేదని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే స్విస్ బ్యాంకులో ఉన్న నల్ల ధనాన్ని వెలికి తీసి దేశంలోని ప్రతి కుటుంబానికి 15 లక్షలు జమ చేస్తామని చెప్పి జన్ ధన్ ఖాతాలు తెరిపించి 10 సంవత్సరాలు గడిచిన 10 పైసలు జమ చేయలేదని అన్నారు. రైతుల పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయలేని బిజెపి ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు 15 లక్షల కోట్లు రుణమాఫీ చేసి రైతుల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరం అన్నారు. రైతుల శ్రేయస్సుకోసం కాంగ్రెస్ తీసుకున్న రుణమాఫీ కార్యక్రమాన్ని బిజెపి, బీఆర్ఎస్ లు హర్షించకుండా విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గతంలో గుట్టలకు, వాగులకు, రియల్ ఎస్టేట్ భూములకు, వందల కొలది ఎకరాలు ఉన్న భూస్వాములకు ప్రజల సొమ్మును రైతుబంధు పేరిట విచ్చలవిడిగా పంచి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ లాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతా పర్యటించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడం ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, ప్రకాష్, ఎదులాపురం తిరుపతి, కొయ్యడ కొమురయ్య, వడ్డేపల్లి మల్లేశం, రేడిగుంట్ల బిక్షపతి, తక్కలపల్లి రాజగోపాల్ రావు, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, చందుపట్ల వీర సోమయ్య, పొన్నాల ఫ్రాన్సిస్, కోదం ప్రభాకర్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచిన్న గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు

– గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

– అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి – హుస్నాబాద్ ఏసిపి సతీష్

**కోహెడ జూలై 20 (ప్రజా జ్యోతి)** చిన్నచిన్న గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల పట్ల, గుడ్ టచ్– బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాల గురించి, కోహెడ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ శనివారం హుస్నాబాద్ ఏసిపి సతీష్– షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ మాట్లాడుతూ.. షీటీమ్‌లు మహిళలకు, బాలికలకు భద్రత మరియు భరోసా అందిస్తాయి. విద్యాసంస్థల వద్ద రద్దీ ప్రదేశాల్లో షీటీమ్‌లు తో నిరంతరం నిఘా చేస్తున్నారు. గతంలో షీటీమ్‌లు 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు సేవలు అందిస్తున్నారు. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి స్నేహిత మహిళా సెంటర్‌లో నిర్వహించే కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని స్నేహిత మహిళా సెంటర్‌లో వివరిస్తారన్నారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్‌ను 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా.. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ మత్తు పదార్థాలను రవాణా చేస్తున్న నిందితున్ని రిమాండ్‌కు తరలించిన రాయపోల్ ఎస్ఐ రఘుపతి



**రాయపోల్ జూలై 20 ప్రజా జ్యోతి** గంజాయి ఇతర మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేస్తూ వ్యాపారం చేసిన, యువతను చెడు వ్యసనాలకు బానిసలుగా చేసిన అలాంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ ఎస్సై రఘుపతి అన్నారు. గతంలో దౌల్తాబాద్ పోలీసు స్టేషన్ లో గంజాయి కేసులో అరెస్టు కాకుండా పరారీలో ఉన్న నిందితుడిని శనివారం వర్గల్ మండలం గౌరారంలో అదుపులోకి తీసుకున్నారు. గంజాయి కేసు నిందితుడు పై దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ కేస్ నమోదు చేయగా, రాయపోల్ ఎస్ఐ రఘుపతి కేసు దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కి చెందిన ఉమేష్ సింగ్ అక్రమ గంజాయి రవాణా చేస్తూ ఎంతో మంది యువకులను గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నట్లుగా సమాచారం ఉండడంతో అతనిపై గతంలో దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో కేస్ నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఉమేష్ సింగ్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదయినప్పటి నుంచి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఉమేష్ సింగ్ ను వర్గల్ మండలం గౌరారంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వెంటనే నిందితుడిని గజ్వేల్ కోర్టు లో హాజరు పరచగా జడ్జి నిర్ణయం మేరకు జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారం శిక్షించబడతారన్నారు. రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

– శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్



**రాయపోల్ జూలై 20 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్య బోధన చేయడం జరుగుతుందని శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ అన్నారు. శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యాబోధన చేయడం జరుగుతుందని, ప్రతి తరగతిలో 70 శాతం మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్ట్ లలో చదవడం, రాయడం చతుర్వేద ప్రక్రియలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం 30 విద్యార్థులు పైగా అడ్మిషన్ పొందుతున్నారని ఈ సంవత్సరం 38 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు. ప్రతి విద్యార్థి ప్రగతిని ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రతి తరగతికి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి విద్యార్థులకు ఇచ్చే హోంవర్క్ ను తల్లిదండ్రులకు పంపించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పాఠశాల ప్రగతి బాటలో నడుస్తుందన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రం నుంచి 75 మంది విద్యార్థులు శేరిపల్లి పాఠశాలకు విద్యను అభ్యసించడానికి వస్తున్నారు. వారానికి రెండుసార్లు యోగ, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రీడింగ్ కార్నర్, లైబ్రరీలో పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులో ఉంచడంతో భాష పై పట్టు సాధిస్తూ, రీడింగ్ స్కిల్స్ పెంపొందించుకుంటున్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి హాజరు, ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. శేరిపల్లి ప్రాథమిక పాఠశాలకు తమ విద్యార్థులను పంపించినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో శనివారం జరిగిన బంగారు మైసమ్మ,మావురాల ఎల్లమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్ ఫాస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో సిద్దిపేట ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గుడి సభ్యులకు 25,111/- రూపాయలు విరాళంగా అందజేశారు.

## బడికి పంపడం తల్లిదండ్రుల బాధ్యత చదువు నేర్పడం మా బాధ్యత





**ధారూర్ జూలై 20(ప్రజా జ్యోతి)** పిల్లల భవిష్యత్తు గురించి కలలు కందం ఇందుకోసం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందరం చేయి చేయి కలుపుదాం విద్యార్థుల జీవితాలను వారు కన్న కలలను నిజం చేద్దాం అనే నినాదంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి ఎలా ఉందో తెలుసుకోవడం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులను బడికి పంపడం తల్లిదండ్రుల బాధ్యత చదువు నేర్పడం మా బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం,రమేష్,మోహన్ రెడ్డి,అన్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం శనివారం నాడు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్,మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ...... ప్రతిరోజు ప్రతి విద్యార్థిని పాఠశాలకు పంపించాలని పంపించినప్పుడే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థం అవుతాయని విద్యార్థులను ఎవరు కూడా పొలాల వద్దకు పనుల కోసం తీసుకుపోకూడదని విద్యార్థుల భవిష్యత్ చదువుతూనే మారుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సహకరించాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందని విద్యార్థుల హాజరు నమోదు కూడా బాగుందని విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమని వారు అన్నారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టి మా పిల్లలు కాదు మీ పిల్లలు అనే విధంగా క్రమశిక్షణతో కూడిన చదువు నేర్పాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యాదమ్మ,విద్యార్థులు ఉపాధ్యాయులు అశోక్,వజీర్, విష్ణువర్ధన్ రెడ్డి,విశ్వేశ్వర్, షబానా,గౌరీ శంకర్,శ్రీ ప్రియ, శ్రీనివాస్,భవాని,యాదమ్మ, అరుణ,సరిత,శాంతమ్మ, అరుణ,రవికుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో రేణుక దేవి,





**ధారూర్ జూలై 20(ప్రజా జ్యోతి)**విద్యార్థులకు ఎలాంటి భోజనం అందిస్తున్నారని ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్న డీఈవో రేణుక దేవి,మండల పరిధిలోని నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుశనివారం నాడు డీఈఓ రేణుక దేవి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఎలా కొనసాగుతున్నాయని ప్రధానోపాధ్యాయులుఎం,రమేష్ నీఅడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అలాగే మరుగుదొడ్లు పాఠశాల వరండాలో వేసిన బండలను సరిచేయాలని ఏఈ ప్రణీత్ కు చరవాణిలోమాట్లాడారు.పాఠశాల గేట్ పెద్దదిగా పెట్టాలని విద్యార్థులు చేతులు కడిగే ప్రదేశంలో వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని ఎఈ గారికిసూచించారు.పాఠశాలలో 25 శాతం నిధులు మంజూరు చేయడం జరిగిందని పాఠశాలకు 23 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని పాఠశాలలో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆమె అన్నారు.పాఠశాలకు మధ్యాహ్న భోజనం సిద్ధం చేయడానికి వంటగదిలేక ఇబ్బంది కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు ఏం,రమేష్ డిఈఓ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకుపోతానని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.రమేష్ ఉపాధ్యాయులు ఉన్నారు.

### ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని

## కలిసిన నవాబుపేట్ మండల భాజాపా ఉపాధ్యక్షులు

**నవబుపేట్ జూలై 20(ప్రజా జ్యోతి)** శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో కే జి ఆర్ గార్డెన్ లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని నవాబుపేట్ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజాపా మండల నాయకులు కూడా పాల్గొన్నారు.



### తన్ని తరిమి కొట్టడానికి మీరెవరు ఇక్కడే

## ఉంటున్న, ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్న ఏనుగు రవీందర్ రెడ్డి

– 23 వేల డిఫిషెట్ నీ పూడ్చి 8వెయిల 889

ఓట్ల మెజార్టీతో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకున్నాం ఏనుగు...

– 35 సం"ల నుంచి దోచుకుంటున్నదంతా బయట పడుతుందని నన్ను వెల్ల కొడతారా..



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బాన్సువాడ) జూలై 20.** బాన్సువాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు రుణమాఫీ సంబరాలలో భాగంగా ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం సమావేశం ఏర్పాటు చేశారు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు అసలైన కార్యకర్తలు నా వెంట ఉన్నారు, ఇంత వర్షం పడుతుంటే కూడా లెక్కచేయకుండా వర్ని చౌరస్తా నుండి బాన్సువాడ వరకు కూడా ఎక్కడ వెనుకంజ వేయకుండా పెద్ద ఎత్తున వాహనాలతో ర్యాలీ నిర్వహించిన మీరు అసలైన కార్యకర్తలు అని కొనియాడారు మొన్న జరిగిన మీటింగ్లో నా గురించి విమర్శలు చేశారు నేను నాన్ లోకల్, లోకల్ కాదని, పాకిస్తాన్ నుంచి వచ్చానా లేక దుబాయ్ నుంచి వచ్చాన లోకల్ నాన్ లోకల్ కి తేడా తెలియని వాళ్ళ నా గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఏ నియోజకవర్గంలో అయినా పోటీ చేయవచ్చు అన్న విషయం మర్చిపోయి విమర్శిస్తున్నారు నేను నిధి తోడుకోవడానికి ఇక్కడికి రాలేదని ఎవరైతే 35 ఏళ్ల నుండి తోడుకుంటున్నారో ఎక్కడ వారి అవినీతి బయటకు తీస్తాను అని భయంతో నాపై విమర్శలు చేస్తున్నారన్నారు, ఏనుగు రవీందర్ రెడ్డి వెళ్లిపోతాడు అని దుష్ప్రచారం చేస్తున్నారని నేను నా కార్యకర్తలను వదిలి ఎక్కడికి వెళ్ళనని ఇక్కడే ఇల్లు కట్టుకొని ఉంటానని అన్నారు నన్ను ఎందుకు వెళ్లగొడతారు మీ సంపాదనకు మీ అరాచకాలకు అడ్డుగా ఉన్నందుకా నన్ను వెలగొట్టేదన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో ఒకటైన రెండు లక్షల రుణమాఫీని చేస్తున్నామని అన్నారు అదేవిధంగా రాబోవు అన్ని ఎలక్షన్లలో మన వంతు కృషిచేసి పార్టీని గెలిపించుకుందామన్నారు. ఆరు గ్యారెంటీల పథకాల అమలు ప్రజల అందరికీ చేరే విధంగా కార్యకర్తలు అందరూ కష్టపడాలని ప్రజలతోనే ఉంటూ భరోసా ఇవ్వాలన్నారు నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు నేను ఒకటి హామీ ఇస్తున్న నేను ఎక్కడికి వెళ్ళను వందశాతం మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి శ్రీనివాస్, కొత్తకొండ భాస్కర్, ప్రతాప్ సింగ్, కమలాకర్ రెడ్డి, మంత్రి గణేష్, పాత బాలు, శ్రావణి దేవేందర్ రెడ్డి, కిషోర్ యాదవ్, తనబుద్ధి శ్రీనివాస్ యాదవ్, చందు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం సమావేశం!

– సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఈఓ రాజు

– విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత




**రాజంపేట జూలై 20 (ప్రజాజ్యోతి) :-** రాజంపేట మండలం తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పిటిఎం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు హాజరయ్యారు.ఈ సమావేశంలో డీఈవో రాజు,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పిల్లలకు కుటుంబమే మొదటి బడి.. తల్లిదండ్రులే తొలి గురువులు.. వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకం. అందుకే తల్లిదండ్రులు అన్ని విద్యా కార్యకలాపాల్లో పాల్గొంటే ఇటు పిల్లలు, పాఠశాలలు బాగుంటాయనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పీటీఎం(పేరెంట్స్-టీచర్స్ మీటింగ్) నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి తల్లిదండ్రిని భాగస్వామ్యం చేసి ప్రతి నెల మూడో శనివారం ఈ సమావేశాలు జరుగుతాయని,సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించడంలో ఉపాధ్యాయులకు సహకరించాలని, ప్రతి విద్యార్థి ఇంట్లో 'చదివే మూల' ఏర్పాటు చేసుకోవాలని," ఇంటింటా చదువుల పంట" యాప్ ను ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాలన్నారు. ఇంటి దగ్గర మీ పిల్లల కోసం సమయం కేటాయించి వారి భవిష్యత్తుకు తోడ్పడాలని, తల్లిదండ్రుల సూచనలు ఉపాధ్యాయులు తప్పకుండా స్వీకరించాలన్నారు.

**విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత**

జిల్లా విద్యాధికారి రాజు చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేశారు. స్పోర్ట్ డ్రెస్సులకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు,గ్రామ పెద్దలను ఆయన అభినందించారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఈ పాఠశాలలో 'చదివే మూల' పేరిట కార్యక్రమం నిర్వహించబడటం, విద్యార్థులు స్టడీ రూమ్ లో ఒక టేబుల్, అవసరమైన చిత్రపటాలు అతికించుకోవడం, ముఖ్యంగా ఈ కార్యక్రమంను ముందు నుండి పాఠశాల సమయంలో పాఠశాల సమయనంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యార్థుల ఇండ్లలోకి ప్రధానోపాధ్యాయులు దొమ్మాటి బిక్షపతి వెళ్లి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం అభినందనీయమని డిఇఓ రాజు కొనియాడారు. స్పోర్ట్స్ డ్రెస్ ల కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను,విద్యార్థులు తల్లిదండ్రులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామస్వామి, ఏఎంఓ వేణుగోపాల్ శర్మ, సీఎంఓ కృష్ణ చైతన్య, మాజీ ఎంపీటీసీ రాజు, ఏ ఏ పీ చైర్మన్ లత,ఉపాధ్యాయులు, సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.